01ATP23_01ATP23.qxd 23-03-2024 PM 10:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 24 మార్చి 2024 పేజీలు : 04

వైజాగ్ డ్రగ్స్ దొంగలు చంద్రబాబు సన్నిహితులే

- సిబిఐ విచారణ జరిపించండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత

సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 23 ప్రభాతవార్త

వైజాగ్‌లో వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్‌లో దొంగలంతా చంద్రబాబు సన్నిహితులేనని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని 47వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దుర్గాదేవితో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎకాపా అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి, బ్రౌచర్లను అందించి సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోమారు వైసీపీకి ఓటు వేసి గెలపించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. డ్రగ్స్ దిగుమతి చేసుకున్న కంపెనీ ప్రతినిధులతో చంద్రబాబుకు సంబంధాలు ఉన్నాయన్నారు. చంద్రబాబుతోపాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి కుమారుడుకు సైతం వ్యాపార భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. డ్రగ్స్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఎలక్షన్ కమిషన్ కూడా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే వైసీపీ తరుపున ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు వ్యవహారం దొంగే.. దొంగ అన్నట్లుగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగుతోందని, ప్రజలంతా వైసీపీ వైపే ఉన్నారని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రంలో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్త ం చేశారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు బూటకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన వైస్సార్సీపీని గెలిపిద్దాం

ఎన్నికల ప్రచారానికి శ్రీకారం పల్లెనిద్రలో వీరాంజనేయులు

ఎన్నికల ప్రచారిన్ని ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

పల్లెనిద్రలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం మార్చి 23 ప్రభాతవార్త

పేదల పక్షాన నిలిచిన వైస్సార్సీపీని రానున్న ఎన్నికలలో మోజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు,ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలాంపల్లి, చెదుళ్ళ,రోటరీపురం గ్రామంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నీలాంపల్లి గ్రామంలో శ్రీ నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ వైయస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులను కళ్లారా చూసిన జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక పేదల అభ్యన్నతి కోసం నవరత్నలు పథకాలు అమలుచేశారన్నారు.ప్రభుత్వ సంక్షేమపథకాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపిందన్నారు.ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అభివృద్ధి చేసి చూపించారన్నారు.అనంతరం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ మాట్లడుతూ నిరుపేద కుటుంబానికి చెందినసామాన్యకార్యకర్తకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయుల కు అవకాశం కల్పించారు.వైకాపా పేదల పార్టీగా జగనన్న నిరూపించుకున్నారు. చంద్రబాబునాయుడు డబ్బున్నవారికి మాత్రమే టికెట్లు కేటాయించారు.గత టిడిపి పాలనలో ఎస్సీ,ఎస్టీ.బీసీ మైనార్టీలకు చంద్రబాబునాయుడు చేసిందేమి లేదన్నారు.ప్రజల్ని మోసం చేయడానికి చంద్రబాబు పొత్తులతో వస్తుంటే ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. జగనన్న అభివృద్ధి కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. అనంతరం రోటరీపురం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పల్లెనిద్ర చేశారు.ఈ కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి, రమణరెడ్డి, జడ్పిటీసీ భాస్కర్,సర్పంచు పార్వతి,ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, పూల నారాయణ స్వామి, బయపరెడ్డి,చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి,సాకే లక్ష్మి నారాయణ, రంగారాయల్,మండల ఎస్సీ సెల్ కన్వీనరు కాటమయ్య, గంగరాజు, రామ్మోహన్‌రెడ్డి, చంద్రమోహన్, ముసలన్న, నాగేశ్వరరెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే జగన్ పాలన కొనసాగాలి..!

-ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లోనూ గెలుస్తాం -టీడీపీకు, ఎమ్మెల్యే కేశవ్‌కు ఓటు అడిగి నైతిక హక్కు లేదు

-విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం నిర్విరామంగా కొనసాగాలన్నా రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పారదర్శక పాలన కొనసాగాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ అసెంబ్లీ, అనంతపురం పార్లమెంటు అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ అన్నారు. శనివారం వారు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజులతో కలిసి మాట్లాడారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ మా ఓటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకేనని భరోసా ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు, సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నిర్వహించిన సర్వేలో ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14.5శాతం ఓట్ల ఆధిక్యంలో ఉందన్నారు. మరోమారు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు, తెలుగుదేశం పార్టీకు ప్రజలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎమ్మెల్యే గెలిచి కూడా ఆయన కేవలం హైదరాబాద్‌కే పరిమితమై ఎన్నికలొచ్చాయని బయటకొచ్చి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ప్రెస్‌మీట్: విలేఖరుల సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు మాలగుండ్ల శంకర్‌నారాయణ

హనుమంత వాహనంపై కోనేటి రాయుడు విహారం

హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

కదిరి, మార్చి 23 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. త్రేతాయుగంలో రామలక్ష్మణులు తన భుజస్కంధాలపై మోసిన హనుమంతుడు కలియుగంలో మరోసారి నరసింహుడికి వాహనంలా మారి తన క ఓరిక తీర్చుకుంటారని భక్తులు విశాసం. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణల, మల్లెల సౌర బలనడుమ తీరువీధుల్లో విహరించిన స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. నమో నరసింహా అంటూ కదిరి పురవీధులు మారు మ్రోగాయి.

సెలవు రోజుల్లోను పన్ను చెల్లించవచ్చు

అనంతపురం, మార్చి23 ప్రభాతవార్త

నేడు, రేపు ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ నగరపాలక సంస్థలో పన్ను చెల్లించడానికి కౌంటర్లు పనిచేస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ వై.మేఘ స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు పన్ను బకాయిదారులకు వడ్డీ మాఫీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో సెలవు రోజుల్లో కూడా పన్ను చెల్లించేందుకు నగరపాలక సంస్థలో కౌంటర్లు పనిచేస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో పన్నులు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ వై.మేఘస్వరూప్

విజయవాడలో చంద్రబాబుతో

అనంత టిడిపి నేతలు భేటి

- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రబాబు దిశ నిర్దేశం

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి తరపున పోటీ చేసే అభ్యర్థులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో శనివారం విజయవాడలో భేటి అయ్యారు. రాష్ట్రంలోని జిల్లాల నుంచి ఎన్నికల్లో శాసనసభ, స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను టిడిపి అధిష్టాన వర్గం విజయవాడకు ఆహ్వానించింది. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నియోజకవర్గాల అభ్యర్థులు విజయవాడకు తరలి వెళ్లారు. ఎన్నికల ప్రచారాన్ని నిలుపుదల చేసి విజయవాడకు తరలి వెళ్లి పార్టీ సమాజంలో పాల్గొన్నారు. ఎ న్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలు, ఎన్నికల ప్రచారం, ప్రభుత్వం వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం, సామాజిక మద్యామాల ద్వారా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడం, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ప్రజలకు చేరువ చేయడం వంటి కీలక అంశాలపై నాయకులకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురంజిల్లా అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షురాలు బికె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్, కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు, జితేందర్‌గౌడ్, సింగనమల పరిశీలకులు గుర్రప్ప నాయకుడు, సింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, కదిరి టిడిపి అభ్యర్థి యశోదమ్మ, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

యండిఎం ఏడి పై ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

ఏడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం ఉదయం 8:50 గంటలకు అనంతపురంలో మూడవ రోడ్డులో ఉన్న శారద మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను పరిశీలించగా...కరెక్షన్ చేయలేదని గుర్తించి పిఎస్‌హెచ్‌ఎం మారుతి లతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మన సొంత పిల్లలకు ఇలాగే చేస్తే ఎలా ఉంటుందో చెప్పండి అని ప్రశ్నించారు. ఇక్కడ వర్క్ బుక్స్‌ను కరెక్షన్ చేయకపోతే మీరు ఏమి చేస్తున్నారని, అసలు మీరు ఈ స్కూల్‌ను ఎన్ని సార్లు విజిట్ చేశారని ఎంఈవో వెంకటస్వామిని ప్రశ్నించారు. ఎంఈవో స్కూల్‌ను విజిట్ చేసినట్లు ఇచ్చిన రిపోర్టును పరిశీలించాలని డీఈవోను ఆదేశించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, ఈవిఎస్ పుస్తకాలను కరెక్షన్ చేసి తనకు ఫోన్ చేసి చెప్పాలని డీఈవోను ఆదేశించారు. మనలో క్యాలిటీ లేకపోతే పిల్లలు కూడా నాన్ క్యాలిటీ అవుతారన్నారు. సిలబస్ చెబితే సరిపోతుందా?, మనం ఏమి చేయాలన్నది ఆచరణలో అమలు చేయాలన్నారు. టీచర్లను తమ జాబ్ చార్ట్ ప్రకారంగానే మీకు పని చేయమని చెబుతున్నా మన్నారు. తెలియక చేసిన తప్పును తెలిసి చేస్తే తప్పు కాదా? అని ప్రశ్నించారు. ఆ తర్వాత ఇస్కాన్ భోజన నాణ్యతను పరిశీలించా రు. భోజనం నాణ్యత ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ భోజనాన్ని వంద శాతం తింటున్నారా? లేదా? అని తీసుకుంటారని పిఎస్‌హెచ్‌ఎంను అడిగారు. గత నెల రోజులగా ఎంత భోజనం తింటున్నారో రిపోర్టు ఇవ్వాలని ఆర్జెడీని ఆదేశించారు. ఇక్కడ ఎండిఎం ఎవరు చూస్తుంటారని డీఈవోను అడగగా...ఏడి-2 చూస్తారని చెప్పింది. అతను ఎక్కుడున్నారని అడిగితే రాలేదని చెప్పడంతో డీఈవో, ఆర్జెడీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడి-2 నాగరాజును సస్పెండ్ చేయాలా?, ఇది ఏమైనా మంచి పద్ధతా?, నేను జిల్లాకు వస్తానని ఏడి-2కు నిన్న చెప్పలేదా?, అతను రానని ఏమైనా చెప్పారా? చెప్పండి అని డీఈవోను అడిగారు. భయం ఉంటే డీఈవో పోస్టు వద్దు. డీఈవో అంటే స్ట్రెట్‌గా ఉండాలన్నారు. చేయగలిగితే చేసుకోండి, లేదు నేను అందరితో మంచిగా ఉండాలనుకుంటానంటే...నేను టీచర్లతో ఎందుకు మంచిగా ఉండకూడదని అనుకుంటానన్నారు. ఆ తర్వాత మరుగుదొడ్లను పరిశీలించగా...బాలుర మరుగదొడ్లలో ఒక ట్యాప్‌ను ప్రిన్సిపాల్ సెక్రెటరీ స్వయంగా ఆన్‌చేసి ఆఫ్ కాకపోవడాన్ని గుర్తించి సమగ్రశిక్ష ఏపీసీ, ఏపీఈడబ్ల్యూఐడిసి ఈఈ, ఇంజనీరింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు చేయాలనుకుంటే చేయండి...లేకుంటే వెళ్ళిపోండి, ఏపీసీగా రావడానికి చాలా మంది ఉన్నారని ఏపీసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ ప్లాంట్‌ను ఫిట్టింగ్ చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ స్కూల్లో వర్ బుక్స్ కరెక్షన్, ట్యాప్ పనిచేయకపోవడం, వాటర్ ప్లాంట్ ఫిట్టింగ్ చేయకపోవడంపై తనకు రిపోర్టు అందజేయాలని డీఈవోను ఆదేశించారు. అక్కడ నుంచి సునీతానగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ స్కూల్‌ను తనిఖీ చేశారు. అద్దె భవనంలో ఎందుకున్నారని, శారద ప్రైమరీ స్కూల్లోకి ఎందుకు వెళ్ళలేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఖాళీ చేసి ఆ స్కూల్లోకి షిఫ్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి శ్రీదేవిని ఆదేశించారు. అక్కడ నుంచి కెఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. అక్కడికి ఎండిఎం ఏడి ను పిలిపించి తాను వస్తానని తెలిసి మీరు ఎందుకు రాలేదని ప్రిన్సిపాల్ సెక్రెటరీ తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. తనకు ఎవరు చెప్పలేదని చెప్పడానికి ప్రయత్నించగా... పక్కనే ఉన్న డీఈవోను పిలిచి ఇతనికి రావాలని చెప్పారా? లేదా? అని అడగగా...అందరూ 9:30 గంటలకు రావాలని చెప్పానని డీఈవో సమాధానం ఇచ్చారు. ఒక వ్యవస్థలో సీనియర్ ఆఫీసర్‌కే రెస్పెక్ట్ లేకపోతే వ్యవస్థ నడుస్తుందా?, నా తర్వాత ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు హైయ్యర్ ఆఫీసర్స్ ఎవరైనా ఉన్నారా?, నాకే నీవు లెక్క చేయకపోతే , ఇక ఎవరికి లెక్క చేస్తారో చెప్పండిఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 8వ తరగతి విద్యార్థుల బైజ్యూస్ ట్యాబులను పరిశీలించారు.ఆ తర్వాత డీఈవో, డీవైఈవో, హెచ్ఎం, టీచర్లతో ఐఎఫ్ఫి ఫ్యానల్ ఆపరేటింగ్ చేయించారు. హెచ్ఎం, టీచర్లు సరిగ్గా చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలాఖర్ లోగా నేర్చుకోని తనకు ఫోన్ చేయాలని హెచ్ఎంకు తన నెంబర్‌ను ఇచ్చారు అక్కడే పక్క తరగతి గదికి వెళ్ళగా...అక్కడ విద్యార్థులు అంతా ఇరుకుగా క్రింద కూర్చోవడాన్ని చూసి ఏపీసీని పిలిచి పిల్లలు ఎందుకు క్రింద కూర్చున్నారని, బెంచీలు ఎందుకు లేవని ప్రశ్నిం చారు. మీరు ఏపీసీగా వచ్చి ఎన్ని రోజులు అయిందని అడగగా...నాలుగు నెలలు అయిందని ఏపీసీ చెప్పారు. నా విజిట్ నోట్స్ చదువుకున్నారా?, ఏ స్కూల్లో పిల్లలు ఎక్కువ ఉన్నారో చెప్పాలని అడగగా...ఏపీసీ తడబడ్డారు. కెఎస్ఆర్ స్కూల్‌ను ఒక్క సారైనా తనిఖీ చేశారా? అని ప్రశ్నించగా లేదని సమాధానం ఇచ్చారు. నా నెక్స్ట్ విజిట్‌లో ఎక్కడైనా బెంచీలు ఖాళీ ఉండి, ఇక్కడ పిల్లలు క్రింద కూర్చోని కనిపిస్తే పరిస్థితి బాగుండదని హెచ్చరించారు. అక్కడ మరొక చిన్న తరగతి గదిలో పిల్లలు క్రింద కూర్చోవడాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. బెంచీలను స్పాట్ వాల్యూషన్‌కు వినియోగించుకున్నారని, అందువలన పిల్లలు క్రింద కూర్చున్నారని ఏపీసీ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి చెప్పడం జరిగింది. ఈ స్కూల్లో ఎందుకు స్పాట్ వాల్యూషన్ పెట్టుకున్నారని, భయట ఎక్కడైనా ఇంజనీరింగ్ కళాశాలలు, పంక్షన్ హాల్స్‌లో పెట్టుకోవచ్చు కదా? అని డీఈవోను ప్రశ్నించారు. మీ సెట్టీ కోసం స్పాట్ వాల్యూషన్ సెంటర్‌ను ఇక్కడ పెట్టుకున్నారా?, మీ వల్లన పిల్లలు క్రింద కూర్చోవచ్చునా?, నెక్ట్ టైం స్పాట్ వాల్యూషన్ సెంటర్‌ను ఇక్కడ కాకుండా మరొక చోటకు మార్చాలని డీఈవోను ఆదేశించారు. అక్కడ నుంచి రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌కు వెళ్ళి అక్కడ 13 మంది అంధ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారోనని ఆరా తీశారు. ఆ తర్వాత అక్కడే ఎంపిడివో కార్యాలయంలో ఎన్నికల వీసీకి హాజరైయ్యారు. ఆ తర్వాత రాప్తాడు మోడల్ స్కూల్, బికెఎస్ జెడ్పీహెచ్‌హెస్, అనంతపురంలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ వై.రాఘవరెడ్డి, డీఈవో బి.వరలక్ష్మి, ఏపీసీ వర ప్రసాద్‌రావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శివకుమార్, సమగ్రశిక్ష డీఈ శంకరయ్య, డీఈవోలు, ఏఈలు, విద్యాశాఖ, సమగ్రశిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్కాన్ భోజన నాణ్యతను తిని పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సెక్రెటరీ

ప్రచారం నిర్వహిస్తున్న సురేంద్రబాబు కుటుంబ సభ్యులు

తెలుగుదేశం పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు భార్య రమాదేవి, తనయుడు యశ్వంత్, కో డలు ఇషిత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత పర్యటన చేపట్టి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సురేంద్రబాబుకి ఓటు వేసి గెలిపిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందని అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.

తెలుగుదేశం పార్టీ అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి

డి.హీరేహాళ్, మార్చి 23 ప్రభాతవార్త:

ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా శ్రేణులు

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని హీర్హేహాళ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలలో ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే బడుగు, బలహీన వర్గాలు బాగుపడుతాయని, రాష్ట్రాభివృద్ధి ఆయనతోనే సాధ్యమౌతుందన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కటి మేలు జరుగుతాయని తెలిపారు. అలాగే నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి తీసుకు రావాలన్న కాలవ శ్రీనివాసులను ఎమ్మెల్యే కావాలని, మన మందరం కాలవ శ్రీనివాసులను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

236కర్ణాటక మద్యం స్వాదీనం

డి.హీరేహాళ్, మార్చి 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోమలాపురం చెక్‌పోస్టు వద్ద కర్ణాటక నుండి అక్రమంగా మద్యంను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని 236కర్ణాటక మద్యం(90ఎంఎల్) టెట్రా ప్యాకేట్లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని సోమలాపురం చెక్‌పోస్టువద్ద సిబ్బందితో కలిసి తనిఖీలు చేస్తుండగా బొమ్మనహాళ్ మండలంలోని కొలగణహాళ్లి గ్రామానికి చెందిన వన్నూరుస్వామి అనే వ్యక్తి కర్ణాటక నుండి 140(90ఎంఎల్) టెట్రా ప్యాకేట్లను తీసుకువస్తుండగా అతన్ని పట్టుకుని మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే నాగలాపురం గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ అనే వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుండి 96(90ఎంఎల్)టెట్రా ప్యాకేట్లను మరియు మోటార్ సైకిల్‌ను స్వాదీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మరోసారి జగన్‌కు అవకాశం ఇస్తే..మరింత సంక్షేమం.. అభివృద్ధి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 23 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం చేస్తారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రజలు అడుగడుగునా రంగయ్యకు ఘన స్వాగతం పలికారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు.

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి చేయూత

- క్రీడా,వివాహ వేడుకకు, వైద్య పరీక్షలకు సాయమందించిన సంస్థ చైర్మన్ బద్దేనాయక్..

శెట్టూరు, మార్చి 23 ప్రభాతవార్త

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యాలు

కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్ ఆపన్న హస్తం అందించారు. శనివారం పట్టణంలోని స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సంతోష్ ఆగ్రాలో జరుగు జాతీయ స్థాయి లాక్రోస్ క్రీడలకు ఎన్నికయ్యాడు. కిట్, రవాణా ఖర్చుల నిమిత్తం 15,000 అందజేశారు. శెట్టరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన రాజకుమార్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. తొందరలో అనంతపురం పట్టణంలోని సవీర ఆసుపత్రిలో ఆపరేషన్ ఉన్నందున ట్రస్ట్ తరపున 20వేలు చెక్కును అందజేశారు. కంబదూరు మండలం వెంకటాంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ కూతురికి ఐపార్స్‌పల్లిలో 25న జరుగు ఉచిత వివాహాల్లో పెళ్లి జరుగును. పెళ్లికి కావాల్సిన బట్టలు, సరుకులు ఏమి తీసుకోలేదని ట్రస్టుకు తెలియజేయగా రూ.10వేలు, బద్దేనాయక్ సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదరికంలో విద్యా, వైద్యం అందకుండా దూరమై నష్టపోకుండా ముందుకెళ్లేలా తన వంతుగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయం చేస్తున్నామన్నారు. ఒక్కరితోసాయం చేయడం మొదలు పెట్టాం. నేడు వందలాది మందికి సాయం చేసే అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కరణం రాము, శెట్టూరు మండలం ఎంఎస్ హనుమంతరాయుడు, లోకేష్, సూర్యటెక్స్ టైల్స్ యజమాని, సురేష్, ఉపాధ్యాయుడు తిప్పేస్వామి, రవికుమార్ తదితరులు ఉన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..

రాయదుర్గం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాభిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళహారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

సజావుగా 10వ తరగతి పరీక్షలు

బెలుగుప్ప, మార్చి 23 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో సజావుగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎంఇఓ మల్లారెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 197 మందికిగాను 133 మంది హాజరయ్యారు. 64 మంది గైర్హాజరయ్యారు. శ్రీనివాస విద్యానికేతన్‌లో 200 మందికిగాను 197 మంది హాజరయ్యారు. ముగ్గురు మాత్రమే గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 192 మందికిగాను 182 మాత్రమే హాజరయ్యారని, 10 మంది హాజరు కాలేదన్నారు.

టిడిపి ఎన్నికల కమిటీ ఎంపిక

హిందూపురం టౌన్, మార్చి 23 ప్రభాతవార

తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గం ఎన్నికల కమీటిని శనివారం ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గం పొలిటికల్ కో ఆర్డినేటర్‌గా పావులూరి శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటివ్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ సురేంద్ర, అసెంబ్లీ మీడియా కో ఆర్డినేటర్‌గా డిఇ రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా రామాంజినేయులు ఎంపికయ్యారు.

ఎరడికెర చెక్‌పోస్టును తనిఖీచేసిన డియస్‌పి శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం మార్చి 23 ప్రభాతవార్త,

రికార్డులు పరిశీలిస్తున్న డియస్‌పి

మండలంలోని ఎరడికెర చెక్‌పోస్టును డియస్‌పి శ్రీనివాసులు తనికీ చేశారు చెక్‌పోస్టులో రికార్డులను పరిశీలించిన అనంతరం వాహనాలను తనికీ చేశారు ప్రతి ఒక్క వాహనంను జాగ్రత్తగా చెక్‌చేసి అక్రమంగా డబ్బు,మద్యం వంటివి తరలించకుండా చూడాలని అన్నారు.వాహనాలను చెక్‌చేశేముందు ఫోటోలు వీడియోలు తీస్తు చెక్‌చేసి పంపాలని సిబ్బందికి సూచించారు.

కలిసికట్టుగా వైసీపి ప్రభుత్వంను గెలిపించుకొందాం చందనా శివాజి

బ్రహ్మసముద్రం మార్చి 23 ప్రభాతవార్త,

ప్రచారం చేస్తున్న వైసీపి నాయకులు

మండలోని పిల్లలపల్లి యస్‌సి కాలనీలో వైసీపి గెలుపుకు చందనా శివాజి, ఎంపి పి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో వైసీపి పార్టీ గెలుపే లక్ష్యంగా మనమందరం ముందుకు సాగుదాం అని ఇంటింటికి కార్యకర్తలతో కలిసితిరిగి కళ్యాణదుర్గం ఎంయల్ఎ అభ్యర్థి తలారిరంగయ్య,ఎంపి అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణను అత్యదికమెజారిటీతో గెలిపించిజగన్‌కు గిఫ్టిగాఇచ్చి కళ్యాణదుర్గం అభివృద్ధికై బాటలు వేసేలా చేద్దాంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా కార్యకర్తలు,నాయకలు,పెద్దఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆదిమూర్తిని పరామర్శిస్తున్న యశ్వంత్

బ్రహ్మసముద్రం 23 ప్రభాతవార్త,

గాయపడిన వ్యక్తిని పలకరిస్తున్న యశ్వంత్

మండంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన అదిమూర్తి రోడ్డుప్రమాదంలో గాయపడి అనంతపురంలోని సవజీవని హస్పెటల్‌లో చికిత్స పోందుతున్న అదిమూర్తిని అలిమినేని యశ్వంత్ గాయపడిన అదిమూర్తిని పరామర్శించి కుటుంభంకు దెలుగుదేశంపార్టీ అండగావుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి గ్రామానికి చెందిన పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు యశ్వంత్‌వెంట అదిమూర్తిని పలకరించారు.

జగనన్న గోరుముద్ద నాణ్యంగా కడుపు నిండా పెట్టాలి... పిడిఎస్‌యూ

కణేకల్లు, మార్చి 23 ప్రభాతవార్త:

బోజనాన్ని పరిశీలిస్తున్న పిడియస్‌యూ నాయకులు

విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద నాణ్యతగా కడుపునిండా విద్యార్థులకు అందించాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాద్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. కొత్తపల్లి లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కణేకల్లు మండల కె.కొత్తపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నబోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కణేకల్లు డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద నాణ్యత పాటించడం లేదని అదేవిధంగా విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న బోజనం ఏజెన్సీల నిర్వాకం వల్ల విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. కావున తక్షణం కణేకల్లు డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలన్నీ కూడా మధ్యాహ్నబోజనం పర్యవేక్షణ చేయాలి, ఏజెన్సీలో అవకతవకలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు కడుపునిండా భోజనం అందించే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని ప్రగతీశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, పిడిఎస్‌యూ నాయకులు వంశీ, చిన్న, సుమంత, భరణి, విజయ్, సూరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి.. సంక్షేమ పథకాలతో ఆనందించండి...మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు, మార్చి 23 ప్రభాతవార్త:

ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి.

వంద సార్లు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి మరిన్ని సంక్షేమ పథకాలతో ఆంధ్ర ప్రజలంతా ఆనందాలతో ఉండాలని రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పూలచెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. పూలచెర్ల గ్రామంలో ఇంటింటికి మెట్టు కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక పార్టీ శ్రేణులతో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు మళ్లీ ప్రతి పేదవాడి అందాలన్న, సువర్ణపాలన కొనసాగాలన్న వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైయస్. జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపి అభ్యర్థిగా శంకర్‌నారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంకు అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షులు మారెన్న, జడ్పిటిసి పద్మావతి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉషారాణి, మాజీ వైస్ ఛైర్మెన్ వండ్రప్ప, మాజీ ఎంపిపి ఆలేరు రాజోపాల్‌రెడ్డి, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేకర్‌రెడ్డి, రచ్చుమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం ఎంపి టికెట్ బిజెపికే ఇవ్వాలి

హిందూపురం, మార్చి 23 ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

తెలుగుదేశం, జనసేన, బిజెపి ఎన్నికల పొత్తులో భాగంగా హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని భారతీయ జనతాపార్టీకి కేటాయించాలని శనివారం ఆ పార్టీ రూరల్ మండలాల నాయకులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, హిందూపురం రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణిరెడ్డి, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణ, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం, మార్చి 23 ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండులను పురస్కరించుకుని ఈ నెల 30వతేదీన హిందూపురంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం పోస్టర్లను శనివారం సంఘం కార్యదర్శి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ నాగేంద్రకుమార్ తదితరులు విడుదల చేశారు. ఈ నెల 30న ఆరాధన టివి సౌజన్యంతో నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ రెవరెండ్ స్టీఫెన్‌రాజ్, కోశాధికారి విక్టర్ సల్మాన్ రాజ్, ఆనంద్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ యువకెరటం భగత్‌సింగ్

చిలమత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త

భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విప్లవ యువకెరటం భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో భూర్వా పార్టీలకు బుద్ధి చెప్పి లౌకిక పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఫిరంగ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు, అతి పిన్నవయసులోనే దేశం కోసం ప్రాణాలను అర్పించారన్నారు. నేటి యువత వారి ఆశయాలను కొనసాగిస్తూ రాజకీయ స్వాతంత్ర్యం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, లక్ష్మీనారాయణ, సదాశివారెడ్డి, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి కోర్టు పనితీరు భేష్

-పుట్టపర్తి బార్ సభ్యుల సన్మానం లో ఏడిజె శోభారాణి కితాబు

పుట్టపర్తి టౌన్ మార్చి23 ప్రభాతవార్త

ఏడిజె శోభారానికి సత్యసాయి చిత్రపటాన్ని బహుకరిస్తున్న బార్ సభ్యులు.

పుట్టపర్తి కోర్టుపనితీరపై ఫోర్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి యం.శోభారాణి సంతృప్తిని వ్యక్తం చేశారు.వార్షిక తనిఖీ లొ భాగంగా ఆమె శనివారం పుట్టపర్తి కోర్టును సందర్శించి కోర్టు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అధ్వర్యంలో పుట్టపర్తి బార్ సభ్యులు కోర్టు తనిఖి నిమిత్తం విచ్చేసిన ఏడిజె శోభారాణిని స్వాగతిస్తూ మర్యాదా పూర్వకంగా భేటి అయ్యారు.ఈ సందర్భంగా కొర్టుపని తీరుపై వకబు చేశారు.కేసులు సత్వరదిశగా పురోగతి ఉందని అభిప్రాయపడ్డారు.ప్రశాంతతకు నిలయమైన పుట్టపర్తి లో పనిచేయడం ద్వారా సదరు వాతావరణ పనిచేసే కార్యాలయాల్లో ప్రతిబింబిస్తుందన్నారు. ఇక్కడి అధికారి పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి న్యాయవాదులు కేసుల సత్వర పరిష్కారంలో చక్కటి సహకారాన్ని అందించాలని అబిలాషించారు.తరుపరి న్యాయవాదులు ఏడిజె శోభారాణికి సత్యసాయి చిత్రపటాన్ని అందజేసి దుష్యాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్,పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి,బార్ సభ్యులు యదుభూషన్,కృష్ణమూర్తి,అబూబకర్, ఇందిర, నాగేంద్ర,హరిక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజ స్థాపన పీస్ వెల్ఫేర్ సొసైటి ముఖ్య ఉద్దేశం

పుట్టపర్తి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త

ప్రముఖులకు బాబా చిత్రపటాన్ని అందిస్తున్న డాక్టర్‌లు

అంధత్వ రహిత సమాజమే స్థాపనే పీస్ సొసైటి ముఖ్యఉద్దేశం అని డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆప్తో మెట్రిస్ట్ దినోత్సం పుట్టపర్తి శిల్పారామం ఆడిటోరియంలో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ బొగ్గు సురేష్ అధ్యక్షత వహించగా విదేశీయులైన హేల్గా హోస్వ లచే జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు.టైటాస్ ఐ ప్లస్ రిజనల్ మేనేజర్ రజారెడ్డి,గ్రీన్ భరత్ శంకర్‌నారాయణ, విజయలక్ష్మి, రఘుపతి, సత్యనారాయణ, ప్రజాపతి,మహేష్,డాక్టర్ యువరాజ్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అల్ట్రావిజన్ ఐ హస్పటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాక,వేలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్‌లు చేయడమే లక్ష్యంగా విద్యార్థులను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పటు చేసి అందులో కంటి జబ్బులను గుర్తించి పుట్టపర్తిలోని అల్ట్రావిజన్ ఐ హస్పటల్‌లొ ఆపరేషన్‌లు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా సంస్థకు మంచి సేవలు అందించిన వాలంటీర్లకు,విద్యార్థులకు డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో అవార్డులు అందించారు.పలువురి ప్రముఖులకు సత్యసాయి చిత్రపటాన్ని బహుకరించారు.అల్ట్రావిజన్ ఐ హస్పటల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతికి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్లుకున్నాయి.ఈ కార్యక్రమంలో సివి ప్రసాద్,లక్ష్మిరెడ్డి,శ్రీదేవి,వనయ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు రికవరీ బాధితులకు అందజేసిన పోలీసులు

ధర్మవరం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

రికవరీ సొమ్మును అందజేస్తున్న పోలీసులు

పట్టణంలోని ఎల్.సిఇపురంలో వారం రోజుల కిందట అమృతవల్లి అనే ఓ మహిళ దుకాణంలో ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసి, బెదిరించి గొలుసు, కమ్మలు వెండి పూత వినాయక విగ్రహం దొంగతనం చేసి పారిపోయారు. బాధితురాలు అమృతవల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 24 గంటల్లో ఇద్దరు వ్యక్తులను సిఐ సుబ్రహ్మణ్యం అరెస్టు చ ఏయడం జరిగింది. అనంతరం మరొక వ్యక్తిని గాలించి పట్టుకొని, తమదైన శైలిలో విచారణ చేయగా ఆదొంగనుంచి గొలుసు, కమ్మలు, వెండి పూతతో పూసిన వినాయక విగ్రహమును స్వాధీనం చేసుకొని బాధితురాలుకు అందజేశారు. ముగ్గురు దొంగల్లో ఒకరు మైనరు, మరొకరు బాల నేరస్తుడు, తన్వీర్ కలిసి ఈ దొంగతనం చేశారని సిఐ తెలిపారు. సొమ్ము రికవరీ పట్ల వార్డు కౌన్సిలర్ బుశెట్టి రామకృష్ణ, బాధజతురాలు అమృతవల్లి వన్‌టౌన్ సిఐకు సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేశారు. రికవరీని కొన్ని రోజుల్లోనే కవర్ చేయడంలో సిబ్బందిని, సిఐ సుబ్రహ్మణ్యంను డిఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

అక్రమ మద్యం రవాణాపై దాడి

- ఇద్దరు వ్యక్తులు అరెస్టు

ధర్మవరం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

అక్రమ మద్యం చూపుతున్న పోలీసులు

పట్టణంలోని సాయి నగర్‌లోని హోటల్ వద్ద ఆంధ్ర అండ్ కర్ణాటక మద్యం అమ్ముతున్న వనం లక్ష్మినారాయణ, అతని భార్య వనం గంగమ్మలను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి మూడు ఆంధ్ర లెక్కరు, పది ఎన్టిపిఎల్ కర్ణాటక టెట్రా పాకెట్స్‌ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఏఎస్ఐ పుట్టప్ప, కానిస్టేబుల్ అబ్దుల్, శశికళ సహకారంతో ఈ అక్రమ మద్యం రవాణాను చేదించినట్లు తెలిపారు. పట్టణంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, రవాణా చేసిన గంజాయి అమ్మిన, మట్కా అండ్ పేకాట ఆడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. పై సమాచారం ఎవరైనా తెలిస్తే వెంటనే సిఐ నెంబర్ 944079681కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుడిబండ, మార్చి 23 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

మండలంలోని కరికెర చెక్‌పోస్టు వద్ద కర్ణాటక మద్యాన్ని గుడిబండ ఎస్సై ముని ప్రతాప్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ చేస్తూ ఉండగా మండల పరిధిలోని దాసరపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అతని వద్ద నుంచి 300 రాజా విస్కీ పాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని, వీటి విలువ దాదాపు 18 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎవరైనా శాతి భద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, వెంకటేష్, మహ్మద్ రఫి, హరినాథ్, భాస్కర్, జగన్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కారు డోరు తగిలి వ్యక్తి దుర్మరణం

పుట్టపర్తి టౌన్ మార్చి23 ప్రభాతవార్త

మృతిచెందిన దామోదర్ (ఫైల్‌ఫోటో)

పట్టణంలో ఇన్నోవాకారు డోరు తగిలి మోటర్‌సైకిల్ పై వెళ్తున్న లెక్కల దామోదర్(38)అనే వ్యక్త

03ATP23_03ATP23.qxd 23-03-2024 PM 10:53 Page 1

పారిశుద్ధ్య విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవ్

- కమిషనర్ వై.మేఘ స్వరూప్

పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా శానిటరీ సెక్రటరీలతో మాట్లాడుతున్న కమిషనర్

అనంతపురం, మార్చి23 ప్రభాతవార్త

పారిశుద్ధ్య విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ వై.మేఘ స్వరూప్ హెచ్చరించారు. శనివారం ఆయన నగరంలని విద్యుత్‌నగర్,ఆదర్శనగర్, శారదానగర్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు, జెఎన్‌టియూ రోడ్డు,విజయనగర కాలనీ, హమాలీకాలనీ తదితర ప్రాంతాలను ఆయన ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని, ప్రధాన రోడ్లుపై చెత్త కనిపించకుడదని, హమాలీ కాలనీలో ఆయా రోడ్లపై చెత్త ఎక్కువుగా పడివుండడాన్ని గమనించి, భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఎప్పటికపుడు చెత్త ఎత్తివేసేలా చూడాలని సంబంధిత పారిశుద్ధ్య పర్యవేక్షకులను హెచ్చరించారు. నగరపరిధిలో ఎప్పటికపుడు చెత్తను తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే ఇంకా ఎక్కడైనా చెత్త పేరుకుపోయి వుంటే సంబంధిత శానిటరీ సెక్రటరీలకు లేకుంటే సిబ్బందికి ప్రజలు సమాచారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

క్షయ వ్యాధి నివారణకు కలిసి కట్టుగా కృషి చేద్దాం

కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రరకళ

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రకళ

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త

క్షయ వ్యాధి నివారణ కొరకు కలిసి కట్టుగా కృషి చేద్దామని కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రకళ (గైనకాలజిస్టు) పేర్కొన్నారు. నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి సూపర్‌వైజర్ ఉమాదేవి మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నివారణ కొరకు మందులు పూర్తిగా వాడాలని ఈ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది క్షయ వ్యాధి నివారణకొరకు స్వచ్ఛందంగా పాల్గొని బాధపడుతున్నవారికి అండగా ఉండి వైద్యం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కమ్యునిటీ హెల్త్ సెంటర్ నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీగావెళ్లి అక్కడ మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగనాయకులు పిహెచ్‌సి తరిమెల సూపర్‌వైజర్ అశ్వర్థ, సచివాలయ ఎఎన్ఎం శైలజా, ల్యాబ్ టెక్నీషియన్లు, గీత సురేష్, ఎంఎల్‌హెచ్ పిలు అనూష, వరలక్ష్మి, జ్యోతి, ఉషా, రాధ, శ్వేత, జి.మౌనిక, హరిత, ఎం.మౌనిక, కౌసర్, దివ్య భారతి, శింగనమల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో హోలీ సంబరాలు

హోలీని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్‌పాఠశాలలో హోలీ ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు ఎంపి.శ్రీనివాసులు పాటశాల ప్రధానోపాధ్యాయులు జి.లావాణ్యరామ్ పాల్గొనడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశ్యారు. అలాగే హోలీని రంగురంగుల పండుగల అంటారు అని ఇది భారతదేశంలోని ముఖ్యమైన పండుగలలో ఒకటి అని ప్రతి సంవత్సరం హోలీని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు రంగులను చల్లుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. కేవలం సేంద్రీయ రంగులని మాత్రమే ఉపయోగించాలని చెప్పడం జరిగింది.

ద్విచక్రవాహనాన్ని డీ కొన్న కాలేజి బస్సు

- ఇద్దరు మృతి

బుక్కరాయసముద్రం మార్చి 23 ప్రభాతవార్త

మృతిచెందిన ఏసోబు,తలారి బండెన్న ఫైల్‌ఫోటో

బుక్కరాయనముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని రోటరీపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటిఐ ఇంజనీరింగ్ కళాశాలవద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు.స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.వైయస్ఆర్ కడప జిల్లా బలపన గూడూరు గ్రామం,పెద్దమెడియం మండలానికి చెందిన ఇరుపోతుల ఏసోబు (34),తలారి బండెన్న(41) కూలిపనులు చేసుకొని జీవనం చేసుకొనేవారు. వీరు ఇద్దరిది కులాలు వేరైయినా స్నేహితులు ఇద్దరు ఎక్కడికి పోయినా కలిసి పోతాఉంటారు. అనంతపురం లో కూలిపనులు మాట్లడేందుకు ఇక్కడికి వచ్చారు.తిరిగి అనంతపురం నుండి తిరిగి వారి స్వగ్రామాలకు వెళ్ళుతుండగా ఎస్ఆర్ఐటికళాశాల వద్ద తాడిపత్రినుండి అనంతపురం వస్తున్న పివికెకె ఇంజనీరింగ్ కళాశాల బస్సు వేగంగా వచ్చి ఎదురుగ వస్తున్న ద్విచక్రవాహనంను డీకొనడంతో ద్విచక్రవాహనదారులకు బలమైన గాయాలు కావడంతో ఇద్దరు అక్కడికి అక్కడే మృతిచెందారు.ఏసోబు కు భార్య కవిత,ఇద్దరు కుమారులు ఉన్నారు.తలారి బండెన్న భార్య లక్ష్యదేవి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతదేహలను పోస్టుమార్డర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు. బుక్కరాయసముద్రం పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నరు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు

విజేతలకు జ్ఞాపికలు అందచేస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 23 ప్రభాతవార్త

యాడికి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. విజేతలకు నగదు, షీల్డ్‌లను అందచేశారు. ఈ పోటీలను మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు రోజులు సాగిన ఈ పోటీల్లో 40 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బొంబాయి రమేష్‌నాయుడు మాట్లాడుతూ గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకుని ఆడాలన్నారు. తక్కువ ఖర్చుతో జాతీయ స్థాయి క్రీడగా కబడ్డీ వుందని విద్య క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాలు సులువగా దక్కే అవకాశం వుందన్నారు. ఇందులో ప్రథమ బహుమతి 20 వేల రూపాయలను దాత కోన లక్ష్మినారాయణరెడ్డి, జె.సి నారాయణరెడ్డిలు విజేత కొనకొండ్ల టీంకు అందచేశారు. ద్వితీయ బహుమతి మహమ్మద్‌బాష 15 వేల రూపాయలను తాడిపత్రి టీంకు అందచేశారు. తృతీయ బహుమతిని కడ్డీల నాగేంద్ర 10 వేల రూపాయలను గుంతకల్లు టీంకు అందచేశారు. నాల్గవ బహుమతి 5 వేల రూపాయలను కోటి వెంకటరాముడు యాడికి టీంకు అందచేశారు. గెలుపొందిన జట్లకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను బొంబాయి రమేష్‌నాయుడు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ కెయం లింగన్న

వాట్సప్ గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

నల్లచెరువు, మార్చి 23, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కెయం లింగన్న శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ అడి మ్‌న్‌లకు, వాట్సప్ వినియోగదారులకు, నాయకులుకు అవగాహన కల్పిస్తూ వాట్సప్, ఫైస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఏ ఇతర సోషలమీడియా యాప్‌లలోని గ్రూప్‌లలో రాజకీయాలకు సంబంధించిన పోస్టులు, కుటుంబ సమస్యలు, వ్యక్తిగత పోస్టులు వంటి పెట్టకూడదని, అలా పెడితే గ్రూప్ అడ్మిన్‌ల మీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనల కోడ్ ఉండటంతో ఆ పోస్టులు పెట్టకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రూపులలో వ్యతిరేఖ పోస్టులు పెడితే కఠన చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై కెయం లింగన్న తెలిపారు.

మండలంలో బిఎస్ఎఫ్ సిబ్బందితో రూట్‌మార్చ్

గ్రామాలలో రూట్‌మార్చ్ నిర్వహిస్తున్న బిఎస్ఎఫ్ సిబ్బంది

నంబులపూలకుంట, మార్చి 23, ప్రభాతవార్త:

కదిరి డిఎస్పి శ్రీలత , సిఐ వెంకటేష్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోపాలపురం, వెలిచెలమల, వడ్డిపల్లి, టిఎస్‌పల్లి వంటి గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి రూట్‌మార్చ్ నిర్వహించడం జరిగింది. రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామంలో ఎలాంటి హింసకు తావు ఇవ్వకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని, గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మడం, పేకాట ఆడటం, ఏ ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్పికుంట ఎస్సై తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఎంజిరెడ్డి విరాళం

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంజిరెడ్డి

తనకల్లు, మార్చి 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారాముల వారి ఆలయానికి ప్రముఖ పారిశ్రామికవేత్త వైసిపి నాయకులు ఎంజి.రెడ్డి రూ. 1,00,116 రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది. ఈ నగదు మొత్తాన్ని శుక్రవారం ఎంజి.రెడ్డి టీమ్ సభ్యులు సమరసింహారెడ్డి చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద రిటైర్డ్ విఆర్ఓ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కనసానివారిపల్లికి చెందిన సమరసింహారెడ్డి, నరసమ్మ కుమారుడైన పారిశ్రామికవేత్త ఎంజిరెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న ఆలయం కోసం ఎంజిరెడ్డి రూ. 1,00,116 రూపాయలు విరాళం అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధి కోసం అండగా ఉంటానని హామీ ఇవ్వడం ఆయన గొప్పతనమని కొనియాడారు.

కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, ఎం.విశ్వనాథరెడ్డి, కె.రెడ్డిప్పరెడ్డి, ఎం.చంద్రమోహన్, ఎస్. జనార్ధన్‌రెడ్డి, ఆర్. నర్సిరెడ్డి, జి. నరసింహులు, రామ్మోహన్‌రెడ్డి, ఎం.రమణారెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, కె. మహేశ్వర్‌రెడ్డి, ఎం.శ్రీనాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, పూజారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలను కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్‌మహమ్మద్

వై.ఎస్.షర్మిలను కలిసిన నూర్ మహమ్మద్

అనంతపురం, మార్చి23 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలైన వై.ఎస్ షర్మిలను అనంతపురం మాజీ మున్సిపల్ చైర్మన్, నూర్‌బాషా, ముస్లిం దూదే కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నూర్ మహమ్మద్ హైదరాబాదులో ఆమె నివాసంలో కలిశాడు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఎన్నికల్లో అంనతపురం అర్బన్ ఎమ్మెల్యే స్థానాన్ని తనకు కేటాయించాలని కోరగా అందుకు షర్మిల సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

హిందూపురంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సురెన్స్

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీలలో ఒకట్టైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సురెన్స్, ఆంధ్రప్రదేశ్‌ని హిందూపురంలో తన కొత్త కార్యాలయం ధనలక్ష్మిరోడ్ షాప్ నెంబర్ వన్ లక్ష్మి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్-2, టైర్-3 నగరాల్లో అన్సురెన్స్ వ్యాప్తిని పెంచడం మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉందని, బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సురెన్స్ జియో నేషనల్ హెడ్ అమితేష్ ఆనంద్ తెలిపారు. బజాజ్ అలియంజ్ తమ వినూత్న ప్రోడక్‌టలు పరిష్కారాలను హిందూపురం ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సురెన్స్ దాని ఉనికి మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఉపయోగపడుతుందన్నారు. మన దేశంలోని ప్రతి పౌరుడికి సంపూర్ణ ఇన్సురెన్స్ పరిష్కారాలను అందించ డానికి, చేరుకోవడానికి అంకితమైన సంస్థగా, మేము మన దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇన్సురెన్స్ ప్రాముఖ్యతపై అవగాహనను పెంచడానికి ముందస్తుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. టైర్-2 టైర్-3 ప్రాంతాల్లో ఈ కార్యాలయాలను ప్రారంభించడం ద్వారా మా నెట్ వర్క్‌ను విస్తరించడం చేస్తున్నామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా జొల్లు విక్రమ్‌కుమార్, యాడికి,అనంతపురం 515408, 7/108, యాడికి నందు నివసిస్తున్న జొల్లు విక్రమ్‌కుమార్ తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : JOLLU VIKRAMKUMAR
SY NO: 476, Total : 7.92 Cents
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 49/2024
East: సోలా శంకరమ్మ బయలు స్థలం South: 21 అడుగుల వెడల్పు గల రోడ్డు West :వై.సూర్యనారాయణ మరియు మద్దిలేటి పాండురంగయ్య గార్ల ఇండ్లు North: మక్కళ్ల లక్ష్మి గారి బయలు జాగా మరియు ఎం.రామాంజనేయులు గారి ఇల్లు.
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గుంటి బోయ శ్రీనివాసులు, S/o గురప్ప, కనకాద్రిపల్లి, కర్నూలు, 518123, 4/377-1, కనకాద్రిపల్లి నందు నివసిస్తున్న బోయ శ్రీనివాసులు తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : BOYA SRINIVASULU
SY NO: 413/A, 68 Sq yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 75/2016
East: కల్వతల దస్తగిరి బయలు స్థలం, South: వెన్నపూస నాగమ్మ బయలు స్థలం West : తలారి తిరుమలయ్య బయలు స్థలం North: రస్తా
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సరెడ్డి గంగిరెడ్డి S/o రామేశ్వరెడ్డి, గంగాదేవిపల్లి, తాడిపత్రి, అనంతపురం 515415, 2-56,ఎ.గంగాదేవి పల్లి నందు నివసిస్తున్న సరెడ్డి గంగిరెడ్డి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : SAREDDY GANGIREDDY
SY NO: 750-A, 750-B,750-C,6-63 పైకి 0-05,0.020 Sq yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 14256/2022
East: మంజుల సుబ్బరాయుడు బయలు, South: మంజుల వీరనారాయణ బయలు, West : కృష్ణమ్మ బయలు ఈ మధ్యలో ఉండే ప్లాట్ కొలతలు
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గాజుల భార్గవి, C/o గాజుల మధుసూదన్‌రావు, గడ్డగుట్టపల్లి, VTC, తాడిపత్రి, అనంతపురం 515411, 1/84, గడ్డగుట్టపల్లి నందు నివసిస్తున్న గాజుల భార్గవి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : GAJULA BHARGAVI
SY NO: 762-B,762-D.. Sq yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 813/2023
East: హరిజన ఓలేస్ గారి జమున, South: బండ్ల రస్తా, West : పి.రంగనాథరెడ్డి గారి జమేను, North: నేలపాటి గారి జమేను. ఈ మధ్య గల 40 సెంట్లు జమీను మాత్రం ఈ జమీనులో ఎలాంటి చెట్లుగానీ లేవు. అట్టి వాసు కల్పించినట్లు కనుగొనబడే వాస్త వివరములు కల్పించినట్లు కనుగొనబడిన
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గోనసాని కృష్ణయ్య, S/o ఓబన్న, కనకాద్రిపల్లి, కొలిమిగుండ్ల, 518123, 4/109, కనకాద్రిపల్లి నందు నివసిస్తున్న గోనసాని కృష్ణయ్య తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : GONASANI KRISHNAIAH
SY NO: 556, 51 CENTS
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 109/2013
East: అంబటి నారాయణ రెడ్డి భూమి, South: రాస్తా, West : ఓగేటి వెంకటరాముడు భూమి, North: అంబటి శివారెడ్డి భూమి
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గుంటి చిన్న శ్రీనివాసులు, S/o గుంటి రమణయ్య, పెద్దవడుగూరు, అనంతపురం 515405, 00 ముష్టలగతి నందు నివసిస్తున్న జ.చిన్న శ్రీనివాసులు తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : GUNTI CHINNA SRINIVASULU
SY NO: 30-B, 1.05,5082 Sq yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 502/2021
East: నా యొక్క మిగులు జమున, South: వంక మరియు అంకన్న గారి జమేన, West : అశిత్ గారి జమేన, North: అనుమక్క గారి జమేన. ఈ మధ్యలో ఉండే ప్లాట్ కొలతలు
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా లింగం చిన్న పుల్లయ్య, S/o రంగప్ప, నందలపాడు, తాడిపత్రి, అనంతపురం 515411, 16-866A, నందలపాడు నందు నివసిస్తున్న లింగం చిన్నపుల్లయ్య తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : LINGAM CHINNA PULLAIAH
SY NO: 888A1A, Sq yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 3510/2018
East: ఇదే సర్వే నెంబరులో మహబూబ్ సాబ్ గారి బయలు, South: 10 అడుగుల వెడల్పుతో ఉన్న రస్తా, West : ఈ దినం మేము పంచుకొనగా మాలో 2వ ఇసము అయిన లింగం చిన్న పుల్లయ్య గారి ఇదే సర్వే నెంబరులోని భాగం బయలు North: దేవుడు వాసుదేవా గుప్త గారి ఇదే సర్వే నెంబరులో బయలు
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గొంధి భారతి W/o గొంధి వెంకట-శివుడు, తాడిపత్రి, అనంతపురం 515401, 7/7159, గూతి నందు నివసిస్తున్న గొంధి భారతి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : GONDI BHARATHI
SY NO: 66A,67A. 10 Cents
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 1237/2011
East: 30 అడుగుల రోడ్డు, South: ఇదే సర్వే నెంబరులో గల నా సొంత బయలు, West : కటికె శివాజి భూమి, North: పప్పూరు పబ్లిక్ రోడ్డు
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గొంధి వెంకట-శివుడు, S/o గొంధి ఆదినారాయణ, గూతి, అనంతపురం 515401, 7/1759, భారత్ గ్యాస్ వెనుక, గూతి నందు నివసిస్తున్న గొంధి వెంకట-శివుడు తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : VENKATASIVUDU
SY NO: 66A,67A. 40 CENTS
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 6078/2011
East: 30 అడుగుల రోడ్డు, South: సర్వే నెంబరులో గల నా భూమి, West : కటికె శివాజి భూమి, North: ఇదే సర్వే నెంబరులో గల నా భూమి
DOC NO: 2716/2011
East: 30 అడుగుల రోడ్డు, South: సర్వే నెంబరులో గల నా భూమి, West : కటికె శివాజి భూమి, North: ఇదే సర్వే నెంబరులో గల నా భూమి
DOC NO: 2511/2013
East: 30 అడుగుల రోడ్డు, South: ఇదే సర్వే నెంబరులో గల సాకువ రామాంజనేయులు గారి స్థలం, West : కటికె శివాజి భూమి, North: ఇది వరకు నీకు విక్రయించిన బయలు స్థలం
C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

స్థాయి మరిచి ఆరోపణలు చేయడం తగదు

- వైసీపీ ప్రధాన కార్యదర్శి వజ్ర

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి

కదిరి, మార్చి 23 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ స్థాయి మరిచి ఆరోపణలు చేయడం తగదని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వజ్రభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉనికి కో ల్పోయిన టిడిపి నాయకులు విచక్షణ మరచి స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంటపై తెల

04ATP13_04ATP13.qxd 23-03-2024 PM 10:42 Page 1

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కట్టుదిట్టమైన చర్యలు

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మరియు ఎస్పీ

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి పలు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ గౌతమి తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సాదారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవిఎంల కమీషనింగ్ స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె అధికారులతో మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకుమారీ, డీఎస్పీ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ ఎన్నికల్లో వైసీపిదే గెలుపు

- దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపి దే గెలుపు ఖాయమని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఇంటింటికి వెళ్లి అభివృద్ధ సంక్షేమం కొనసాగాలంటే వైసీపిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారుజ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి,మాట్లాడుతూ గతంలో పాలించిన పాలకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తిరిగి కూటములు కట్టి ముందుకు వస్తున్నారని,ఎంరెన్ని జతలు కట్టినా జగనన్న చేసిన అభివృద్ధి,సంక్షేమమే గెలిపిస్తుందన్నారు.ఈ ప్రాంత వాసులు చిరకాల కోరికైన సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పాటు చేసుకున్నామన్నారు.లనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుంగ ఓబుళపతి,వైస్‌చైర్మెన్‌లు లక్ష్మినారాయణరెడ్డి,తిప్పన్న పుడా చైర్మెన్ లక్ష్మినరసమ్మ,గంగాద్రి, అగ్రిబోర్డు చైర్మెన్ అవుటాల రమణారెడ్డి,పట్టణ కన్వినర్ రంగారెడ్డి, కౌన్సిలర్‌లు చెరువు భాస్కర్‌రెడ్డి,సాయిగీత,సూర్యగౌడ్ మెప్మా జిల్లాఅధ్యక్షురాలు సాయి లీలారెడ్డి,మహిళా జిల్లా నాయకురాలు కవితా రెడ్డి,కోఆప్షన్ మెంబర్ రఫి వైసీపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకోదండరామస్వామికి పూజలు

అమడగూరు, మార్చి 23 ప్రభాతవార్త మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామ స్వామి ఆలయంలో శనివారం దొనకొండ వెంకటరమణ, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు గురుదత్తస్వామి శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు పంచామృతం, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మగ్బుల్ అహ్మద్‌ను కలిసిన గోవర్ధన్

మగ్బుల్ అహ్మద్‌ను కలిసిన బిసి సెల్ కార్యదర్శి

కదిరి, మార్చి 23 ప్రభాతవార్త వైసీపీ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్య ర్థి మగ్బుల్ అహ్మద్ ను రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా ఎన్ని కైన సంపంగి గోవ ర్ధన్ శనివారం మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పై నమ్మకంతో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డికి ఇందుకు సహకారం అందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలను కలుపుకుని మగ్బుల్ అహ్మద్ నాయకత్వాన్ని బలపర్చడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలోవైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి

- ఓపెన్ సైట్‌లు కబ్జాలకు గురైతే చర్యలు - ఎన్నికల కోడ్ నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలి - 'టౌన్ ప్లానింగ్' సమీక్షలో కమిషనర్ ఆదేశం

టౌన్‌ప్లానింగ్ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్, హాజరైన అధికారులు

అనంతపురం, మార్చి23 ప్రభాతవార్త నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఓపెన్ సైట్‌లను ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్, ఎల్‌టిపిలకు నగరపాలక సంస్థ కమిషనర్ వై.మేఘ స్వరూప్ ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశపు హాలులో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బహుళ అంతస్థుల అనుమతులు, నిర్మాణాలు, ఆన్‌లైన్‌లో డిపిఎంఎస్‌లో తప్పనిసరిగా నిర్ధేశిత గడువులోపు దరఖాస్తు చేయాలన్నారు. ప్రస్తుత నిర్మాణాలు, లేకుంటే పాత కట్టడాలు నిబంధనలు ఉల్లంఘించేవారికి వారం రోజుల్లోపు చార్జిషీట్లు జారీ చేయాలన్నారు. ప్లానింగ్ సెక్రటరీలు నిర్మాణాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఇప్పటి నుంచి నిబంధనలు తూ.చ.తప్పకుండా పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మారుతి హరిప్రసాద్, టిపిఓ శిరీష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాంజలితో పాటు ప్లానింగ్ సెక్రటరీలు, ఎల్‌టిపిలు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన సేవాభావం

- డిసి జన్మదిన వేడుకలు

విద్యార్థులతో డిసి ఆంజనేయులు , ఆశ్రమంలో దుప్పట్లు అందిస్తున్న రఘునాథ్

హిందూపురం, మార్చి 23 ప్రభాతవార్త పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో ప్రముఖ పట్టు చీరల వ్యాపారవేత్త డిసి ఆంజనేయులు 76వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సేవా మందిరంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు వేతనాలు సరిగా రావడం లేదని తెలిసిన డిసి ఆంజనేయులు మానవతా దృక్పథంతో స్పందించారు.

నెలకు 10 వేల రూపాయల చొప్పున రెండు నెలలు సెలవులు మినహా ఒక సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తానని ప్రకటించారు. పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేయాలని ఆయన కోరారు. విధి వంచితులై చూపులేక వైకల్యం వున్న విద్యార్థులను ఆయన ఆప్యాయం గా పలుకరించారు. అదేవిధంగా స్థానిక కొట్నూరులో నిర్మల అనాథ ఆశ్రమంలో ఆయన కుమారుడైన డిసి రఘునాథ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి దుప్పటి, టవలు పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా హంగు ఆర్భాటం చేయడం కంటే ఈవిధంగా సేవా కార్యక్రమాలు చేయడం అందరికీ ఆదర్శంగా నిలించింది.

మీ ఇంటికి ప్రభుత్వం నుండి లబ్ది పొంది ఉంటే మాకు ఓటు వేయండి -మక్బుల్ అహ్మద్

రాసినేపల్లి గ్రామానికి బైక్‌ర్యాలీగా వెళ్తున్న మక్బుల్ అహ్మద్ , ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయండంటూ అభ్యర్థిస్తున్న మక్బుల్ అహ్మద్

తనకల్లు, మార్చి 23, ప్రభాతవార్త: మీ ఇంటికి ప్రభుత్వం నుండి లబ్దిపొంది ఉంటే మా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండంటూ శనివారం మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకల్లు నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీగా రాసినేపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మక్బుల్ అహ్మద్‌కు పూలమాలలతో సత్కరించి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ మీ ఇంటికి ప్రభుత్వం నుండి న్యాయం జరిగింటే మాకు ఓటు వేయండి అన్నారు. రాబోవు రోజుల్లో మన కదిరి నియోజకవర్గంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపెడతానని, నిరుధ్యోగ సమస్యలను తీర్చి కదిరిలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తానని, మీ పిల్లలందరికి నేను తోడు గా ఉంటానని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 99 శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. అక్క, చెల్లెమ్మలకు తెలుగుదేశం పార్టీ చంద్ర బాబునాయుడు అబద్దాలు చెప్పి అందరికీ మోసం చేశాడని, మరల ప్రజల్లోకి వస్తే మీరు నమ్మవద్దని ఆయన మరల మోసంచేస్తాడని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపిస్తే మన రాష్ట్రం సస్యశ్యామలంగా తయారు చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, బైక్‌భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసనాయుడు, సంజీవరెడ్డి, భక్తవత్సల రెడ్డి, కొండా మల్లికార్జున, పొలం సిద్దారెడ్డి, బాబాఫక్రుద్దీన్, కొండకమరల ముస్తఫా, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, మండ్లిపల్లి శీనా, కొండా సుధాకర్, గౌసీపీర్, రహంతుల్లా, పూల శీన, వినోద్, సమరసింహారెడ్డి, నీలకంఠరెడ్డి, అగ్రహారం మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజకులకు దోభీఘాట్ ఏర్పాటు

దోభీఘాట్‌ను సందర్శిస్తున్న వైసిపి నాయకులు

యాడికి, మార్చి 23 ప్రభాతవార్త మండలంలోని రాయలచెరువు గ్రామంలో బసవన్న కతువ సమీపంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సహకారంతో రజకులకు దోభీఘాట్ ఏర్పాటు చేసినట్లు రాయలచెరువు వైకాపా సమన్వయకర్త తలారి నాగేష్ తెలిపారు. గత మాసంలో రజకులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వద్దకు వెళ్లి గ్రామంలో రజక కుటుంబాలు చాలా వున్నాయని వారు రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అయితే తమకు దోభీఘాట్ లేదని, దోభీఘాట్ ఏర్పాటుకు సహాయం చేయాలని రజకులు కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే వారికి దోభీఘాట్ ఏర్పాటు చేసి నీటి వసతిని కూడా ఏర్పాటు చేశారు. శాశ్వత ప్రాతిపదికన ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తలారి నాగేష్ తెలిపారు. అనంతరం దోభీఘాట్‌ను మూలా రవి, హనుమంతురెడ్డి, మోటుపల్లి రవికాంత్, డాక్టర్ శివయ్య, జిలాన్‌బాష, ఉపేందర్‌గౌడ్, నారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మూల రవికుమార్ సందర్శించారు.

సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా కట్టుదిట్టం చేయాలి

- రిటర్నింగ్ ఆఫీసర్ భాగ్యరేఖ

అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ

ఓబుళదేవరచెరువు, మార్చి 23, ప్రభాతవార్త ఎన్నికల వేళ రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా జరగకుండా నిఘా వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ రిటరి న్గింగ్ అధికారి, ఆర్డీఓ భాగ్యరేఖ తహశీల్దార్ ఖాజాబీ, ఎస్సై వంశీకృష్ణలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని సున్నంపల్లి పంచాయితీ కర్నాటక సరిహద్దు పెద్దగుట్లపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ... సరిహద్దు ప్రాంతంలో అక్రమ మద్యం, డబ్బు, గుట్కా, ఇతరత్రా వస్తువులు మండలంలోకి రాకుండా నిఘా ఉంచాలన్నారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత వదలాలన్నారు. ఆర్‌సి, డిఎల్, ఇతర వాహనరికార్డులు కలిగి ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని సూచించారు. ఆర్డీఓ వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర, ఏఎస్సై కిశోర్‌రెడ్డి, విఆర్ఓ నరసింహులు తదితరులు ఉన్నారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలతో కలిసి శింగనమల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు ఎన్నికల ప్రచారం ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ప్రజలకు చేరువ చేసే అంశాలపై నాయకులకు దిశ నిర్దేశం చేసే అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించినట్లు బండారు శ్రావణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు టిడిపి నేతలు జి.సి.బాబు, పసుపుల హనుమంతరెడ్డి, కిన్నెరశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకునికి పితృవియోగం

మేడికుర్తి ఓబులేసు (ఫైల్‌ఫోటో)

హిందూపురం, మార్చి 23 ప్రభాతవార్త భారతీయ జనతాపార్టీ ముఖ్యనాయకులు మేడికుర్తి హరి తండ్రి, రిటైర్డ్ విద్యుత్‌శాఖ ఉద్యోగి మేడికుర్తి ఓబులేసు (82) శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి వుండగా ఒక్కసారిగా ఆయన శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ కన్నుమూశారు. విషయం తెలిసిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకరులు, తదితరులు పెద్దసంఖ్యలో తరలివచ్చి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు అంకాల్‌రెడ్డి, వివిధ ప్రాంతాల నాయకులు తరలివచ్చారు.

35 కుటుంబాలు టిడిపిలో చేరిక

టిడిపిలో చేరిన వారితో జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 23 ప్రభాతవార్త పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన 35 వైసిపి కుటుంబాల వారు శనివారం మండల టిడిపి నాయకుడు కులశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పట్టణంలోని జె.సి నివాసంలో టిడిపిలో చేరారు. వారికి జె.సి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో నారాయణస్వామి, వీరనారప్ప, నవీన్, ఓబులేసు, గంగాధర్, కిట్ట, నారాయణ, రంగనాథ, దామోదర్, తదితరులు వున్నారు.

వేగవంతంగా సాగుతున్న బ్రిడ్జి పనులు

పనులను పరిశీలిస్తున్న వేణురెడ్డి

హిందూపురం టౌన్, మార్చి 23 ప్రభాతవార్త హిందూపురం రూరల్ పరిధిలో 1.20 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నక్కలపల్లి నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని వైసిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం హిందూపురం వైసిపి నాయకుడు వేణురెడ్డి వంతెన నిర్మాణం పనులను పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వేణురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా శ్రీఓబులేసుస్వామి కోన ఉత్సవం

శ్రీఓబులేసుస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

యల్లనూరు, మార్చి 23 ప్రభాతవార్త మండల కేంద్రంలో శనివారం అంగరంగవైభవంగా శ్రీఓబులేసుస్వామి కోన ఉత్సవం జరిగింది. ఉదయాన్నే ఓబులేసుస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. శనగల వంశీకులు ఎద్దులబండిపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వుంచి మేళతాళాల మధ్య ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి స్వామివారిని బొప్పేపల్లి కోనలో వుంచి ఉదయం కళ్యాణం నిర్వహిస్తారన్నారు. ఆదివారం యదావిధిగా స్వామివారు యల్లనూరుకు చేరుకున్నాక భక్తులు పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించనున్నారు.